వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ఉద్దాన తీర ప్రాంతంలో వజ్రపుకొత్తూరు పోలీసులు మాక్‌డ్రిల్ గురువారం నిర్వహించారు. మండలంలో దేవునల్తాడ నుంచి మెట్టూరు గల తీర ప్రాంతంలో బందోబస్తు, తనిఖీలు, మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఇందులో భాగంగా అక్కుపల్లి జంక్షన్ దగ్గర వాహనాలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ సి.హెచ్.రామారావు మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల్లో అపరచితులు ఎవరైనా కనిపిస్తే తమకు సమాచారం అందించాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

పలాస కేంద్రంగా గంజాయి అక్రమ రవాణా అరికట్టాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-పలాస: ఒడిస్సా సరిహద్దు కు సమీపంలో ఉన్న పలాస కు రోడ్డు మరియు రైల్ సౌకర్యం ఉండడంతో గంజాయ్ అక్రమ రవాణా జోరుగా సాగుతుందని దీనిని అరికట్టాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఏ ఐ వై ఎఫ్ నాయకులు అన్నారు. గురువారం అఖి ల భారత యువజన సమాఖ్య (ఏ ఐవై యఫ్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కాశీబుగ్గలో ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా సమితి ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసు, కోన్న శ్రీనివాసరావు లు మాట్లాడుతూ పలాస కేంద్రంగా జరుగుతున్న గంజాయి అక్రమ వ్యాపారాన్ని అరికట్టడంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీస్ యంత్రాంగం విఫలమైందని అన్నారు. పలాస రైల్వే స్టేషన్ ద్వారా అనేక ప్రాంతాల నుండి గంజాయి రవాణా సాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలలు, కాలేజీల కేంద్రంగా విద్యార్థులు, యువతకు తినుబండారాల రూపంలో మత్తుమందును కలిపి మత్తు పదార్థాలకు యువతను బానిసగా చేస్తున్నారని తక్షణమే మత్తు పదార్థాలను అడ్డుకట్ట వేయాలని అన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ప్రతి పాన్ షాపుల్లో కూడా గుట్కా, ఖైని ,పాన్ పరాగ్ లను విక్రయిస్తున్నారని వాటిని కూడా నిషేధించాలని కోరారు. కూటమి ప్రభుత్వం

ఏర్పడిన తర్వాత డ్రగ్స్, మత్తు పదార్థాలను నిషేధిస్తామని చెప్పిన రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత మాటలను తాము అభినందిస్తున్నామని కానీ అవి మాటలు రూపంలో కాక చేతల రూపంలో చూపించి పూర్తి స్థాయిలో డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలను నిషేధించినప్పుడే విద్యార్థి, యువత తల్లిదండ్రులలో ఆనందం వ్యక్తం చేసేవారు అవుతారని ఈ సందర్భంగా వారు అన్నారు. తక్షణమే పలాస కేంద్రంగా జరుగుతున్న మత్తు పదార్థాల బారి నుండి ప్రజలను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గుణశేఖర్, దిలీప్, వెంకటరావు, వల్లభ రావ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండో శనివారం సెలవు అమలుకు దృష్టి పెట్టండి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రతీ నెలా రెండో శనివారం సెలవును అన్ని యాజమాన్యాల జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అమలు జరిగేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లా ఆర్.ఐ.ఓ, విద్యాశాఖాధికారులు దృష్టి నిలిపి చర్యలు చేపట్టాలని ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ సెలవు అమలులో ఏ యాజమాన్యానికి ఎటువంటి మినహాయింపులు ఉండబోవని పక్కాగా అమలు జరిగేలా సంభందిత శాఖల అధికారులతో ప్రత్యేక పరిశీలనా బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే ఈ సెలవు పక్కాగా అమలు కోరుతూ తమ కమిషన్ కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,బాలల హక్కుల సంఘాల నుండి వినతులు, సూచనలు, లేఖల రూపంలో అందుతున్నాయని అన్నారు. కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో వీటిని పరిశీలించి చర్యలు చేపట్టేలా సంభందిత జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నేరుగా ఫిర్యాదులను (ఏపీఎస్‌సీపీసీ ఆర్2018ఎట్ ది జీమెయిల్.కాం) పంపించవచ్చని సీతారాం తెలిపారు.

కాకినాడ బస్సుకు టికెట్ ధర తగ్గించండి

ప్రయాణికులు డిమాండ్

విశాలాంధ్ర-జలుమూరు : కాకినాడ నుండి పాతపట్నం వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు టికెట్ ధర తగ్గించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. మిగిలిన బస్సులు కన్నా అధిక ధర ఉండడం ఇబ్బంది కలుగుతుందని, పాతపట్నం శ్రీకాకుళం వరకు రెండో డిపోకు చెందిన అనేక బస్సులు ఉన్న ఆ బస్సులో ఉన్న ధరపై ఈ బస్సు రేటు పై చాలా తేడా ఉందని అధికారులు పరిశీలించి ఎల్ హెచ్ ఎక్స్ప్రెస్ బస్సులు వలే టికెట్ తీసుకుంటే బాగుంటుందని పలువురు ప్రయాణికులు కోరారు. జలుమూరు మండలం చల్లవానిపేట నుండి శ్రీకాకుళానికి కాకినాడ బస్సు కు 80 రూపాయలు టికెట్ ధర ఇతర బస్సులకు 50 రూపాయలు తీసుకుంటున్నారు. కనుక అధికారులు పరిశీలించి తగ్గించాలని కోరారు.

మురుగునీటి ముంపులో సీపన్నాయుడుపేట

- ఇల్ల చుట్టూ చేరిన మురికి
- ఇల్లు ఖాళీ చేయాల్సిన పరిస్థితి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : సీపన్నాయుడు పేట శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలోనిది, మౌలిక వసతులు లో మాత్రం మారు మూల పల్లెలకంటే అధ్వాన్నంగా తయారైంది. మురుగు నీరు వెళ్లేందుకు దారి లేక మురుగు నీటితో ముంపును పోలిన పరిస్థితి కనిపిస్తుంది. ఇల్ల చుట్టూ మురుగు చేరడం తో సుమారు 9 ఇల్ల యజమానులు ఖాళీ చేసి వేరే ఇళ్లలో ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. సిసి రోడ్డు లు ఉన్నా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో 300 ఇల్లు ఉన్న ఆ గ్రామంలోని మురుగు నీరు బయటకు పోయేందుకు దారిలేక లోతు ప్రాంతం ఇల్లు మురికి కుపాలుగా తయారయ్యాయి. నేషనల్ హైవే విస్తరణతో ఆ ఊరికి ఈ పరిస్తితి దాపురించింది. గత ఐదేళ్లుగా ఇక్కడ స్థానికులు మురికి నీటితో ఇబ్బంది పడుతున్నారు. దోమల బెడద దుర్వాసనతో ఇబ్బందిపడి ఇల్లులు ఖాళీ చేసే వెళ్లిపోయే పరిస్థితి ఉంది. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో కాలువలు ధ్వంసమయ్యాయి. వాటిని పునరుద్ధించేందుకు ఎవరు ముందుకు రాని పరిస్థితి, త్రాగునీరు లేక, బోర్లలో మురుగునీరు చేరి జలాలు కలుషితం అవుతున్నాయి దీనివలన స్థానిక ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. ఇళ్ల నుంచి వచ్చిన మురుగునీరు ఇళ్ల పక్కన ఉన్న గుంటల్లో చేరి తరువాత స్థానికులు ఆ నీటిని మోటార్ల ద్వారా రోడ్లు పైకి మళ్లింపు చేస్తున్నారు. వర్షం పడితె స్థానికులు బెంబేలెత్తిపోయే పరిస్థితి ఉంది మరల తిరిగి ఆ మురుగునీరు ఇళ్లల్లోకి చేరుతుంది అని భయపడుతున్నారు. ఇప్పటివరకు ఎంతమంది అధికారులు వచ్చి చూసిన సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. ప్రజాప్రతినిధులతో ఈ విషయం స్థానికులు తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ఉపయోగ లేకపోయిందనీ స్థానికులు వాపోతున్నారు. గత ఎన్నికలో ఈ వార్డు నుంచి అధికార పార్టీకి తక్కువ ఓట్లు రావడానికి ఇది కూడా ఒక కారణం అని కొందరు అంటున్నారు. కొత్తగా వచ్చిన కూటమి

ప్రభుత్వంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. హైవే పక్కన కాలువపై దృష్టి పెట్టి ఈ మురుగునీరు మల్లింపుకి చర్యలు చేపట్టి ఈ కంపు నుంచి విముక్తి కల్పిస్తారని అధికారులకు, పాలకులకు స్థానికులు కోరుతున్నారు.

- శాశ్వత పరిష్కారం చూపాలి : మురుగు నీరు తో మా గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షం వస్తే మా కష్టం మరింత పెరుగుతుంది. ఇంటి చుట్టూ మురుగు నీరు చేరడం తో ఇంటిలో ఉండలేక ఇబ్బంది పడుతున్నాం. నీరు మళ్ళింపు సొంత డబ్బులతో మోటార్ పెట్టీ తరలిస్తున్నాం. అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపితే మాకు ఈ ఇబ్బంది తప్పుతుంది. మురికి కాలువ నిర్మాణంకి చర్యలు తీసుకోవాలి.

- మేకొటి రాజు, గ్రామస్తుడు.

డయేరియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-టెక్కలి : మండలం పరిధిలో ఈ మధ్య కాలంలో టెక్కలి జిల్లా ఆసుపత్రి నందు డయేరియా మరియు సీజనల్ వ్యాధుల సంఖ్య పెరిగి పదులలో కేసులు నమోదు అవుతున్నాయి. దీనిని గమనించిన అధికారులు డయారియాపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని టెక్కలి వైద్యాధికారులు తెలిజేస్తున్నారు. టెక్కలిలో ఏఎన్ఎం లు, ఆశా వర్కర్ల డయేరియాపై పలు వీధులలో, పాఠశాలల్లో, కళాశాలల్లో, అంగన్ వడి కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. దీనిలో భాగంగా చేతులను శుభ్రపరచుకోవటం, వేడి నీళ్ల త్రాగడం, ఇంట బయట పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడ కూడా నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియపరిచారు. అయితే రోజు రోజుకు డయేరియా మరియు సీజనల్ వ్యాధులు సంఖ్య పెరగడం వలన టెక్కలి జిల్లా ఆసుపత్రిలో డయేరియా వార్డు లేకపోవడంతో రోగులను సాధారణ వార్డులో ఉంచి చికిత్సను అందజేస్తున్నారు. డయేరియా రోగులకు ప్రత్యేక వార్డు లేకపోవడంతో సాధారణ రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో సరిపడా గదులు లేకపోవడంతో డయేరియా వార్డు ఏర్పాటు చేయలేదని ఆసుపత్రి అధికారులు చెప్పుకొచ్చారు. డయేరియా మరియు సీజనల్ వ్యాధులు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వార్డు ఏర్పాటు చేసేలా చూస్తామని అధికారులు అంటున్నారు. హాస్పిటల్ సిబ్బంది మరియు ఉన్నతాధికారులు దయచేసి రోగుల భాధలను గుర్తించి ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-నందిగాం: గత ప్రభుత్వం మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసిందని వారికి వెనక్కి రప్పించి ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేసి వాటిని కాపాడాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయన గురువారం జరిగిన ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యలపై ఆయన మాట్లాడారు. 117 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో తెలుగు, ఆంగ్లం మీడియాలను కొనసాగించాలని, కామన్ సిలబస్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. 1998-2008 డీఎస్సీ ఉపాధ్యాయుల పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. నందిగాం నర్సిపురం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్య ప్రగతికి పాటుపడాలని ఉపాధ్యాయులను సూచించారు. ఆయనతోపాటు రాష్ట్ర జిల్లా కార్యదర్శులు కిషోర్ కుమార్, బాలక్ శంకర్రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీరామ్ మూర్తి, బాబురావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుమార్ స్వామి, గణపతి రావు అన్నారు.

రాయితీపై నిత్యవసరాలు అందించటమే లక్ష్యం

- ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రతి ఒక్కరికి సబ్సిడీకి కందిపప్పు నిత్యవసర సరుకులు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మె ల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం రైతు బజార్ ఆవరణలో సబ్సిడీపై కందిపప్పు విక్రయాల స్టాల్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గత వైకాపా హయాంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటేయని, సామాన్య ప్రజలు కొనుగోలు చేయలేని పరి స్థితిలో నేడు టిడిపి ప్రభుత్వం సబ్సిడీపై కందిపప్పు విక్రయిం చాలని ఉద్దేశంతో నేడు ప్రారంభించడం జరిగిందని వివరించారు. టిడిపి హయాంలో నిత్య వసర వస్తువులు నిలకడగా ఉన్నాయని అన్నారు. పేదవాడు అవసరాలు తీర్చడమే టిడిపి ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతు బజార్లో ప్రజలకు అను కూలంగా ధరలు ఉంటాయని, ప్రజలు నేరుగా రైతు బజార్లో సరుకులు కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మా జీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మి నేని గీత, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, ఇంజ రాపు విశ్వనాథం, బాటా శీను, బరాటం జగదీష్, డిప్యూటీ తాసిల్దార్ డి. అమర్నాథ్, కె రాము, రెవిన్యూ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణపై విద్యార్థులే అవగాహన పెంచాలి

విశాలాంధ్ర-పొందూరు: పెరుగుతున్న జనాభా కారణంగా దుష్ప్రబావాలను అరికట్టాలంటే జనాభా నియంత్రణే మార్గమని తాడివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బల్ల కంటయ్య అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం తాడివలస పీహెచ్సీ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జనాభా నియంత్రణపై గ్రామాల ల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీమెచ్సి సిబ్బంది, ఆశావర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలంలో శుక్రవారం 33/11 కెవి కొర్లాం సబ్‌స్టేషన్ పరిధిలో 11కెవి ఉద్దానం ఫీడరల్‌లో చెట్లు కొమ్మలు కొట్టడం జరుగుతుంది. కావున ఉద్దానం ఫీడర్ పరిధిలో గల గ్రామాలు బారువ, గొల్లగండి, సిహెచ్.గొల్లగండి, రామయ్యపట్నం, ఉద్దానం వాటర్ వర్క్స్ తదితర గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పలాస ఎఈ జి.ప్రసాదరావు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

రైతులకు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి.... ఈ మండలము గోవిందపురం రైతు సేవా కేంద్రంలో సబ్సిడి ఎరువులు గోవిందపురం గ్రామ పరిధిలో కల రైతులకు మాజి సర్పంచ్ రెడ్డి అప్పన్న గురువారము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ,వ్యవసాయ అధికారి రాళ్లపాటి అప్పారావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ బాలకృష్ణ, రైతులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రంలోని ఎస్ వి జె విద్యాసంస్థలలో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్ కాలేజీ ఎన్ ఎస్ ఎస్ యూనిట్1,2 విద్యార్థులకు జనాభా పెరుగుదల వల్ల కలిగే అనార్థాలను ప్రిన్సిపల్ ఎం భాస్కరరావు తెలియజేశారు. ప్రస్తుతం దేశ జనాభా 143 కోట్ల,96 లక్షల34 వేల571 మంది ఉన్నారని తెలిపారు. జనాభా పెరగడం వల్ల కావలసిన సౌకర్యాలు కల్పించడం కేంద్ర,రాష్ట్ర ప్రభుతాలకు భారంగా మారిందని తెలిపారు.జనాభా నియంత్రణ చేయాలని ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పి సత్యం నారాయణ, పీఓలు ఆర్ మహేష్, జగన్నాయుకులు, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పరిశుద్యం మెరుగుపరచాలి

విశాలాంధ్ర-పొందూరు: ప్రభుత్వ ఆదేశాలమేరకు గ్రామాలలో పారిశుద్యం మురుగుకు గ్రామ ప్రత్యేకాధికారులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా హౌసింగ్ పీడీ బి. నగేష్ ఆదేశించారు. మండలకేంద్రంలో మండల పరిషత్ సమావేశమందిరంలో గురువారం సచివాలయ కార్యదర్శులు. గ్రామ ప్రత్యేకాధి కారులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం డ్రైడేను ఉదయం 7 నుంచి 3 గంటల వరకు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో సంపూర్ణ పారిశుద్యం జరగా లన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ ఏఓ సింహాచలం, గ్రామప్రత్యేకాధికారులు రామరాజు, లి రాజారావు, బి. బ్లాక్స్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలంలోగల బోరుభద్ర, దండు గోపాలపురం, సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థి, విద్యార్థినిలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల వివిధ ట్రిబుల్ ఐటీ లకు ఎంపికయ్యారు. దండు గోపాలపురం జడ్పీ హైస్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు అప్పిని కీర్తన (579), ఐఐఐటీ నూజివీడు, అలజంగి షణ్ముఖ ప్రియ (575) ఐఐఐటీ శ్రీకాకుళం, కింజరావు సాత్విక (568) ఐఐఐటీ ఒంగోలు, వాడరేవు భూమిక (561) ఐఐఐటి శ్రీకాకుళం క్యాంపస్ నందు సీట్లు సాధించారు. అలాగే బోరుభద్ర జడ్పీ హైస్కూల్ కి చెందిన విద్యార్థులు పాలిన హారిక (569), పందిరి ఓంకార్ (580), చెక్క సంధ్య (583), జవ్వాది జాహ్నవి (587) ఐఐఐ కి ఎంపికయ్యారు. అలాగే సంతబొమ్మాళి హైస్కూల్ నుండి 8 మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. వీరిలో సాధు దేవి, తంగి జగదీష్, ఎండ తేజ, సాదు మానస, పందిరి ఉమా, బల్ల హర్షిత, గుంటముక్కల సూర్య, గున్న కీర్తి ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య, పాగోటి రామకృష్ణ, బరాటం రామరాజులు విద్యార్థులకు అభినందించారు. ఈసందర్భంగా చెక్క సంధ్యకు విద్యార్థిని తల్లిదండ్రులు చెక్క గోపి లకు ఉపాధ్యాయులు సీట్లు తినిపించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు బాడాన రాజు, తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందస : మందస, హరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు వారణాసి సౌమ్య(575) శ్రీకాకుళం, గౌరకల అనురాధ(568)నూజీవీడు, లబ్బ కోకిల(568) ఒంగోలు ట్రిబుల్ ఐటీకు ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవర ఉమారాజ్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పలాస: పలాస మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మురిపింటి హరిత(588) నూజివీడు ట్రిబుల్ ఐటీ ఎంపికైంది. హరిత కాశీబుగ్గ చైతన్య స్కూల్లో పదో తరగతి చదివింది. హరిత తాతయ్య వంకల రాజారావు జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. హరిత ఎంపిక పట్ల పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ సభ్యులు సిహెచ్ జగదీష్, రాము,డి మహరణ, ఎస్ రవి రమేష్ భాస్కరరావు, తిరుమల, నాని, అశోక్, నారాయణలు హర్షం వ్యక్తం చేశారు.

జలుమూరు: గురువారం విడుదలైన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో సారవకోట మండలం బుడిత గ్రామానికి చెందిన మాసవరపు మధు శ్రీ నూజివీడు ట్రిబుల్ ఐటీ కళాశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ తెలిపారు. ఈమె ఎంపిక పట్ల పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ఆనందం వ్యక్తపరిచారు. ఈమె ప్రాథమిక విద్య భాష్యం అవలింగి జేబిటి పాఠశాలలో నేర్పు కోవడం పాఠశాల వ్యవస్థాపకుడు జె మోహన్ గాంధీ అభినందించారు.

టెక్కలి: ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి తొలి జాబితా ఫలితాలు గురువారం విడుదల చేశారు. ఆ ఫలితాలలో టెక్కలి మండలంలో జడ్పీజిహెచ్ఎస్ టెక్కలి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు తనుష్క (574), పల్లవి (572) మార్కులు సాధించి ఎచ్చెర్ల క్యాంపస్ కి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు నౌపడ. స్నేహరాణి తెలియజేశారు. అలాగే, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతాపురం పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్ విశాల్ (587), మధు (569), డి బాలభాస్కర్ (569) మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు వేణికుమారి తెలియజేశారు. అలాగే, జడ్పీహెచ్ఎస్ చాకిపల్లి పాఠశాలకు చెందిన ఎల్.విలియం కేరి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం అనురాధ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందటం గొప్ప విషయమని అన్నారు. అక్కడ కూడా మరింత బాగా చదివి పాటశాలకు, తల్లితండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఉన్నత చదువులు పై కృషి చేస్తూ మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈ సందర్భంగా వారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

సోంపేట : సోంపేట ఏపీ మోడల్ స్కూల్ ట్రిపుల్ ఐటీల సీట్ల విషయంలో రికార్డు సృష్టించింది. గురువారం విడుదలైన ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో సోంపేట ఏపీ మోడల్ స్కూల్ నుంచి 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ తెలిపారు. దీంతో మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులలో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఎంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. బాలక హాసిని, బతకల హిమావతి, సహస్ర బెహరా, డబ్బీరు హేమంత్‌కుమార్, కోళ్ల మహేష్, కె.రియా, ఎం.శ్రీశ్రావ్య అమృత, పేకల గౌరీ, ఆర్.ఇందు ప్రియా, సీమ దివ్యశ్రీ, తోట కుసుమ, తెలపల్లి లలిత్‌కుమార్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ వర్మతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కవిటి: మండలంలోని సహలాలపుట్టుగ జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇరా రేష్మా నూజివీడు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లిమ్మాయి తెలిపారు. జిల్లా నుంచి గత ఏడాది (2023-24) 10వ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులులో ఇరా రేష్మా నూజీవీడు ట్రీబుల్ ఐ టి కి ఎంపికైయారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లిమ్మాయి తో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది రేష్మకు అభినందనలు తెలిపారు.

ఉద్దేశపూర్వకంగా తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు : డ్వామా పిడి చిట్టిరాజు

విశాలాంధ్ర-కవిటి: ఎంజీఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని డ్వామా పిడి చిట్టి రాజు అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి మండల మహిళా సమైక్య భవనం ఆవరణములో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి చిట్టి రాజు, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 23 పంచాయతీలలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు, సామాజిక పింఛన్ లు పై సామాజిక తనిఖీలు చేపట్టి ఆయా గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం మండల స్థాయిలో 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ పేద ప్రజలకు పని కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న అధికారులు అలానే ఉంటారని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. దివ్యాంగుల పింఛన్ లకు 40 శాతం కంటే ఎక్కువ ఉంటే అర్హులని అధికార ప్రభుత్వం షరతులు విధించిందని ఇలాంటి షరతులు విధిస్తే కొంతమంది లబ్ధిదారులు నష్టపోతారని కావున పథకాలకు అర్హులా కాదా అనేదే చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం టిడిపి నాయకులు ఎస్ వి రమణ, పొందల కృష్ణారావు, బెందాళం రమేష్ మాట్లాడుతూ గతంలో సంభవించిన తుఫానులు విపత్తుల వలన ఉద్యాన వన రైతులు అధికంగా కొబ్బరి, జీడి మొక్కలు నష్టపోయారని కావున ఉద్యానవన రైతులకు కొబ్బరి పంటలో గ్యాప్ ఫిల్లింగ్ కు అనుమతులు మంజూరు, అలాగే ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని ఇలా చేస్తే ఉద్యానవన రైతులకు లాభం చేకూరుతుందని డ్వామా పిడి చిట్టి రాజు కు విన్నవించారు. పిడి సానుకూలంగా స్పందించారు. 23 గ్రామ పంచాయతీల నివేదికలు చదివి వినిపించిన అనంతరం

ఏప్రిల్ ఒకటి 2023 నుండి మార్చి 31 ,2024 ఆర్థిక సంవత్సరం వరకు వెజ్ పేమెంట్ సుమారు 10 కోట్లు, మెటీరియల్ మూడు కోట్ల 53 లక్షల ఆరువేల 37 రూపాయలు, హౌసింగ్ తో కలిపి 3678 పనులు చేపట్టగా అందులో అవకతవకలను గుర్తించి లక్ష 20, వేల రూపాయలు ఫైన్ విధించినట్లు తెలిపారు. అలాగే 26,700 రూపాయలు ఏపీవో ఈసీ టిఏ లకు అపరాధ రుసుము విధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మా ప్రకాష్, డీపీవో బావన లవరాజు, ఏపీడీలు శ్రీనివాసరెడ్డి ,మురళి,ఎస్ఆర్పి ఈ వున్నమి నాయుడు, ఎస్టి గౌరీ శంకర్, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి, పీఆర్ఏఈఈ పి. ప్రవీణ్‌కుమార్, ఏపీవోలు టి. మోహనరావు, శ్రీనివాసరావు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి: మండలం, గూడెం, శాసనం పంచాయితీల రైతులకు గూడెం సచివాలయ పరిదిలో రైతు సేవా కేంద్రం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఖరీఫ్ 2024 ఏడాది కి వరి పంట సాగు కు ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడెం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు గండేటి భీమారావు, శాసనం పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముదుమంచి చిలకన్న, శాసనం ఎక్స్ సర్పంచ్ బందావు అప్పన్న, గూడెం బూత్ కన్వీనర్ మన్నాల శరత్, ఎస్ రాజారావు, బి రాజు, ఎం మన్మథ, జానకి, జి రామారావు, పి డిల్లీ మరియు గూడెం,శాసనం పంచాయతీల టిడిపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సస్పెండైన ఉపాధ్యాయులపై విచారణ

విశాలాంధ్ర-పలాస: మండలం పెదంచల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న బి.మాధవరావు, కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న టి.మన్మధరావులను ఎన్నికల కోడ్‌లో భాగంగా ఒక పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్లు అధికారులు ధృవీకరించడంతో వారిని సస్పెండ్ చేశారు. గురువారం పలాస ఎం.ఆర్.సి కేంద్రంలో టెక్కలి డిప్యూటీ డి.ఇ.వో విలియం ఉపాధ్యాయుల సస్పెండ్‌పై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను పలాస ఎం.ఇ.వో శ్రీనివాసరావు వాటిపై ప్రాథమిక స్థాయిలో విచారణ చేపట్టారని, తాము ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని, ఈ విచారణ నివేదిక జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఆయనతో పాటు ఎంఇవోలు సి. హెచ్.శ్రీనివాసరావు, చెరుకుపల్లి సత్యం, ఉపాధ్యాయులు ఉన్నారు.

జనసేన పార్టీ జెండా విష్కరించిన 'పిసిని'

విశాలాంధ్ర-నందిగాం: మండలం కవిటి అగ్రహారం గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి కణితి కిరణ్ కుమార్, పలాస నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ వేగులాడ దుర్గారావు, నందిగాం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తాడాల చిరంజీవి, నలాన షణ్ముఖరావు, వసువురెడ్డి సోమేశ్, గుమ్మడి నవీన్, జిల్లా కార్యవర్గం స్థానిక టిడిపి నాయకులు జనసేననాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైసీపీ పాలనలో సాగునీటి వనరులు నిర్వీర్యం

పొల్లాడలో వంశధార నీటికి ఎమ్మెల్యే శిరీష జలహారతి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: వైసీపీ ఐదేళ్ల విధ్వంస పాలనలో సాగునీటి వనరులు పూర్తిగా నిర్వీర్యమైనాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలానికి వంశధార నీరు చేరిన సందర్భంగా మాజీ సర్పంచ్ అట్టాడ రఘు ఆధ్వర్యంలో గురువారం పొల్లాడ నల్ల చెరువులో ఎమ్మెల్యే జల హారతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ఐదేళ్లుగా రైతులు నరకాన్ని అనుభవించారు అన్నారు. వంశధార నీరు అందక రైతులు ఐదేళ్లు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. మాజీ మంత్రి అప్పలరాజు కి నియోజకవర్గంలో సాగునీటి వనరులు కోసం తెలియదు కానీ కంకర కొండలు ఎక్కడెక్కడ ఉన్నాయో మాత్రం బాగా తెలుసని ఎద్దేవా చేసారు. వైసీపీ పాలనలో సాగునీరు అందించాలనే కనీస ప్రయత్నం జరగకపోవడం దురదృష్టం అన్నారు. అందుకే ఆ భయానక విధ్వంస పానకు ప్రజలు చరమగీతం పాడారు అన్నారు. ప్రతి .చేనుకు నీరు, ప్రతి చేతికి పని నినాదం తో ఎన్నికలకు వెళితే ప్రజలు ఆశీర్వదించి విజయం అందించారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సకాలంలో వంశధార సాగునీరు అందించడానికి తనవంతు ప్రయత్నం చేసాను అన్నారు. ఇదే ఆదరాభిమానాలు మీ నుండి కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యేగా ఈ పదవీ కాలంలో 90 శాతం పనులు పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, మాజీ ఎంపీపీలు మల్లా సూర్యం, జి. వసంతస్వామి, టీడీపీ నాయకులు పుచ్చ ఈశ్వరరావు, పి. విఠల్, బి. శశిభూషణ్, దువ్వాడ జయరాం చౌదరి, కొల్లి రమేష్, గోవింద పాపారావు, కర్ని రమణ, మరడ దుర్యోధన, పి. సాంబమూర్తి, కె. ఆదినారాయణ, కోనారి కిరణ్ కుమార్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో వంశధార ఊసే లేదు...

విశాలాంధ్ర-పలాస: గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస నియోజకవర్గంలో రైతులకు వంశధార నీటిని అందించడంలో విఫలమయ్యారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. గురువారం పలాస టీడీపీ కార్యాలయంలో వంశధార నీటిని అందించనందుకు రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలో ఇచ్చిన మాటకు కట్టుబడి వంశధార నీటిని శివారు భూములకు అందించడం జరిగిందన్నారు. బాధ్యత గల పదవీ చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించేందుకే తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పి.విఠలరావు, టీడీపీ మండల అధ్యక్షులు కుత్తు మ లక్ష్మణరావు, దువ్వాడ సురేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

జెబిటి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని సారవకోట మండలం అవలింగి జెబిటి పాఠశాల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకు న్నారు. పాఠశాల పిల్లలు ప్రపంచ జనాభా దినోత్సవం సింబల్ ను రంగులతో వేసి వివిధ రకాల పూలతో అలంకరించారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థి తల్లిదండ్రులు జనాభా నియంత్రణ కోసం సహకరించాలని పాఠశాల వ్యవస్థాపకుడు జోగు మహంతి మోహన్ గాంధీ కోరారు.

కార్యకర్తలకు టీడీపీ అండ : విఠల్‌రావు

విశాలాంధ్ర-పలాస: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గ్రామస్థాయిలో టీడీపీ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి అండగా ఉంటుందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠలరావు అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో పలాస మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే గ్రామస్థాయిలో కృషి చేసిన నాయకులను పదవులు కట్టబెట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక లేక భవన కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, సామాన్య ప్రజలు ఇళ్ల నిర్మానాలు చేపట్టేందుకు ఎన్నో ఇబ్బందులుపడ్డారని, అటువంటి పరిస్థితి టీడీపీ ప్రభుత్వంలో రాకూడదని, ఉచితంగా ఇసుక పంపిణీ చేసే ప్రక్రియ చంద్రబాబునాయుడు చేపట్టారన్నారు. కేవలం రవాణా చార్జీలు చెల్లిస్తే ఇంటికే ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. వంశధార శివారు భూములకు అందించిన ఎమ్మెల్యే శిరీషాకు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహనాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తీర్మాణం చేశారు. కార్యక్రమంలో కుత్తుమ లక్ష్మణకుమార్, దువ్వాడ సంతోష్‌కుమార్, వంకల కూర్మారావు, కిక్కర ఢిల్లీరావు, కుమార్‌రాజ్‌లు పాల్గొన్నారు.

చొక్కర కుటుంబాన్ని పరామర్శించిన కోత

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం గునుపల్లి గ్రామానికి చెందిన జన సైనికుడు చోక్కర సందీప్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు పాత పూర్ణచంద్రరావు గురువారం గుణుపల్లి గ్రామానికి వెళ్లి సందీప్ కుటుంబ సభ్యులను పరమర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈయన వెంట జడ్పిటిసి ప్రతినిధి కుక్కల ఉమా మహేష్ (శంకర్) గుణుపల్లి జనసేన అధ్యక్షులు గండుపల్లి ఈశ్వర్ రావు, చెన్నూరు నాగరాజులు ఉన్నారు.

బోరుభద్ర వీధుల్లో భక్తులు ఆధ్యాత్మిక పాదయాత్ర

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: సంత బొమ్మాలి మండలం బోరుభద్ర గ్రామంలో ఆచల పరిపూర్ణ సద్గురు స్వామిలు భక్తబృందం జెండాలు పట్టుకొని గురువారం వీధుల్లో పాదయాత్ర చేశారు. ఆట పాటలతో గురు నామాన్ని స్మరిస్తూ, స్తుతిస్తూ ఇచ్చాపురం నుండి విజయనగరం జిల్లా తొంద్రంగి గ్రామంలో ఉన్న నిజానంద రౌతు రామక్రిష్ణ స్వామి పీఠం వరకు పాదయాత్ర నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాల్లో భాగంగా నరసన్నపేట సద్గురు పీఠానికి గురువారము చేరారు. ఈ కార్యక్రమం ముద్దపు రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో భక్తి భావంతో తలపెట్టిన కార్యక్రమంలో నవిరి రాజు, బొడ్డ తులసీదాసు, శ్రీరాములు, తమరాల చిన్నవాడు, లోళ్ళ శ్రీనివాసరావు పరిపూర్ణానంద భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

గ్రామ దేవతకు ముంచెత్తిన ముర్రాటలు...

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో స్థానిక ఎన్టీఆర్ నగర్ లో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ తాటిపోలమ్మ తల్లి గ్రామ దేవత కు గురువారం అంగరంగ వైభవంగా ముర్రాటలు ముంచెత్తాయి. ఆలయానికి సాయంత్రం మూడు గంటల నుండి భక్తులు బారులు తీరారు. మహిళలు గుంపులుగా ముర్రాటలు, ప్రసాదాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాకాలంలో చుట్టూ గ్రామాలలో వర్షాలు పడుతున్న టెక్కలికి మాత్రం కొంతకాలంగా సక్రమంగా వర్షాలు పడడం లేదని, పెద్ద పెద్ద వర్షాలు కురిసేలా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు గ్రామస్తుల సహకారముతో ఈ ముర్రాటలు కార్యక్రమం ముగిశాయి.



త్రిఫుల్ ఐటికు జిల్లా నుండి పలువురు ఎంపిక

త్రిబుల్ ఐటీకి బోరివంకజెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో చదువుకున్న ఆరుగురు విద్యార్థులకు గురువారం వెలువడిన త్రిబుల్ ఐటీ ఫలితాలలో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బోరివంక జిల్లా పరిశ్రమల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల రామకృష్ణ మాట్లాడుతూ బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న శిలగాపు సౌమ్య శ్రీ నూజివీడు (581), ఎన్ని ఐంద్రిష నూజివీడు (577), రుంకు శ్రీకర్ ఒంగోలు (576), బల్లెడ శ్రీహిత శ్రీకాకుళం (576), బిసాయి లక్షదీప్ ఒంగోలు (575) బార్ల లహరి ఒంగోలు(575) త్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సనపల రామకృష్ణ, స్థానిక సర్పంచ్ బి శ్రీ రాంప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, ఎంపిటిసి సభ్యులు డి.సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బి.విజయ్ కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొనమాలి మజ్జి,పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

ఇద్దరు కేజీబీవీ విద్యార్థినిలు ట్రిపుల్ ఐటి కి ఎంపిక

హిరమండలం: ప్రతీ ఏడాది వలె ఈ ఏడాది పదవి తరగతి 2023-24 విద్యా సంవత్సరములో కూడా హిరమండలం కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం లోని ఇద్దరు విద్యార్ధి నిలు ట్రిపుల్ ఐటీ లో సీట్లు ను దక్కించుకున్నారని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణవేణి గురువారం విశాలాంధ్ర ప్రతినిధి కి తెలిపారు. పదివ తరగతి పరీక్షల్లో మండలం లోని భగీరధిపురం గ్రామం నకు చెందిన కేజీబీవీ విద్యార్థిని వి శ్రావ్య 583 మార్కులు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటి కి ఎంపిక అయ్యారని, అలాగే అంగూరు గ్రామానికి చెందిన కే ఉమాదేవి 572 మార్కులు సాధించి శ్రీకాకుళం ట్రిపుల్ ఐ టి కి ఎంపిక అయ్యారని ఎస్ఓ కృష్ణవేణి తెలిపారు. తోటి విద్యార్థునిలు ఉపాధ్యాయునిలు ట్రిపుల్ ఐటీ సీట్లు ను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

త్రిబుల్ ఐటీకి హైమావతి దీపిక ఎంపిక

జలుమూరు: సారవకోట మండలం బుడితి హై స్కూల్ విద్యార్థిని మధుశ్రీ తో పాటు అలుదు జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన సోడిహైమావతి 571మార్కులు సాధించింది. చిన్న కిట్టాలపాడు హైస్కూల్ కు చెందిన కుర్మాన దీపిక త్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారని ఆయా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వివరించారు. మండలంలో ముగ్గురు విద్యార్థులు ఒకరు న్యూజివీడు, మరో ఇద్దరు ఒంగోలు, శ్రీకాకుళం కు ఎంపిక అవ్వడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి మధు వెంకటరమణ తెలిపారు.

త్రిఫుల్ ఐ టి కు 17మంది విద్యార్థుల ఎంపిక

రణస్థలం: మండలం కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో మొన్న 10వ తరగతిలో అత్యున్నత ఫలితాలు పొందిన విద్యార్థులు నేడు విడుదలైన ఐఐఐటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఒకే పాఠశాల నుంచి ఏకంగా 17మంది విద్యార్థులు ఎంపిక అద్భుతం. నూజివీడు కు 12 మంది విద్యార్థులు కె. శిరీష, బి. శ్రావణి, ఏ. పూర్ణిమ, ఎమ్. హిమవర్షిణి, వి. కిరణ్, సుఫియా షాహిన్, పి. జ్యోతిర్మయి, జి. యోగేశ్వరి, పి. తనూష, కె. జ్యోతి, ఎమ్. వనజాక్షి సీహెచ్. నిరంజన్ లు శ్రీకాకుళం ఎచ్చర్ల లో ముగ్గురు బి. జ్యోష్న, సీహెచ్. కల్యాణి, యు. భవాని ఒంగోలు ఐఐటీ లో ఎన్. కీర్తన మరియు ఆర్‌కె వ్యాలి ఐ ఐ టి లో సీహెచ్. ప్రమీల ఎంపిక కావడంపట్ల కళాశాల ప్రిన్సిపాల్ పొట్నూరు. శ్రీధర్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందంకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఒకే కళాశాల లో 17 మంది ఎంపిక పట్ల విద్యార్థుల తల్లితండ్రులు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు.

ఐఐఐటీకి తాడివలస విద్యార్థులు ఎంపిక

దీపిక రేవతి లక్ష్మి గౌరీశంకర్

పొందూరు : ప్రభుత్వం ప్రకటించిన ఐఐఐటీ జాబితాలో తాడివలస పాఠశాల కు చెందిన ఐదుగురు విద్యార్థులకు చోటు లభించింది. ఈ ఏడాది వచ్చిన 10వ తరగతి పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు ఐఐఐటీకి ఎంపికయ్యారు. తాడివలస పాఠశాల నుంచి సీపాన దీపిక కూన రేవతిలు శ్రీకాకుళం ఐఐఐటీకి, మెట్ట లక్ష్మి, బూర గౌరీశంకర్, మెట్ట రాజశేఖర్లు ఒంగోలు ఐఐఐటీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం బల్ల కంటయ్య తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల సర్పంచ్ తమ్మినేని మనెమ్మ, పాఠశాల ఉపాధ్యాయు లు. ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేసారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-నందిగాం: దేవిపురం 11 కే.వి ఇండస్ట్రియల్ ట్రేడర్లో జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నందువలన కొత్త అగ్రహారం సబ్ స్టేషన్ పరిధిలో గల తురకలకోట, జగిత్యాడ, బడగం దేవపురం, బోరుభద్ర, కాపు తెంబూరు, లవనుపల్లి, వజ్జులపేట, సింగ్ పురం తదితరు గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని వినియోగదారుల సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకర్రావు తెలిపారు.

సాగులో మెళకువలు పాటించాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రస్తుత సీజన్లో రైతులు వ్యవసాయ సాగులో సరైన పద్ధతులను అవలంభించాలని కృషి విజ్ఞాన కేంద్రం(ఆవ దాలవలన) శాస్త్రవేత్త డాక్టర్ భాగ్యలక్ష్మి అన్నారు. మండలం ఎస్‌ఎంపురంలో కేవీకే, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, వంట దిగుబడులు, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించారు. కలుపు మొక్కల నివారణకు పంట సాగునకు ముందు పిచికారీ చేయాల్సిన మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు త్రినాథ్, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా అమ్మవారి ఆలయాలు ప్రతిష్ట.

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని పెద్ద ఎర్ర గోవింద పుట్టుగ గ్రామంలో శ్రీ చింతామణి తల్లి,కాళీమాత అమ్మవారి ఆలయాలు ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం అమ్మవారి మందిర ప్రవేశం, త్రిశూల స్థాపనం కార్యక్రమాలను పురోహితులు రామచంద్రదాస్, నరసింహదాసు, శ్యామ్ సుందర్ పాడి లచే పూజా కార్యక్రమాలు చేపట్టి ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు చేశారు. అనంతరం భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం

పాఠశాలలను ఎంపీడీఓ తనిఖీ

విశాలాంధ్ర- హిరమండలం : మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అంగన్వాడీ కేంద్రాలను, హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపీడీఓడి డి స్వరూపరాణి గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల పరిసరాల పరిశుభ్రత విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తదితర విషయాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వర్షకాలం లో దోమలు, ఈగలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే కాలం కనుకవ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి, వేడి వేడి భోజనాలను విద్యార్థులకు పెట్టాలని, అలాగే అంగన్వాడీ కేంద్రాలు ఎంపీడీఓ తనిఖీ చేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణా వేణి, పంచాయతీ జూనియర్ సహాయకులు ఎ నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు...

సర్వ శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న పార్ట్ టైం పిఈటిలకు రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర-కవిటి: సర్వ శిక్ష అభియాన్ పరిధిలో గత 12 ఏళ్లుగా పనిచేస్తున్న హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాంట్రాక్ట్ టీచర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ కు గురువారం ఆయన క్యాంప్ కార్యాలయం రామయ్య పుట్టుగలో మర్యాదపూర్వకంగా కలిసి మెమోరండం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 550 మంది పీఈటీలు ఉండగా డీఎస్సీ ద్వారా ఈ పోస్టులు చూపించడంతో వీరికి ఇబ్బంది ఉంటుందని ఎమ్మెల్యే అశోక్ తెలియజేశారు.ఎ మ్మెల్యే సానుకూలంగా స్పందించి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి మీకు తగిన న్యాయం చేయడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాక ప్రతినెల మొదటి తారీకు జీతం పడేటట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే రెగ్యులర్ విషయం విద్యాశాఖ మంత్రి లోకేష్ వద్దకు మీయొక్క నాయకులకు తీసుకువెళ్లి మీ సమస్యలు తెలియజేసి మీకు న్యాయం జరిగేటట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ హెల్త్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మెమోరాండం అందజేస్తున్న దృశ్యం

అధిక జనాభాతో అనర్థం

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-పోలాకి: అధిక జనాభాతో అనర్థం కలుగుతుందని పోలాకి ప్రాథమిక వైద్యశాల విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. గురువారం కార్యక్రమం పై పోలాకి వీధిలలో ర్యాలీ నిర్వహించారు.జరిగిన ర్యాలీ అవగాహన సదస్సులో లీవ్ నో వన్ బిహైండ్, కౌంట్ ఎవరీ వన్. ప్రపంచ ఆరోగ్య దినోత్సవము పురస్కరించుకొని అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడుతూ అపరిమితంగా పెరిగిపోతున్న జనాభాని అదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదనీ అపరిమితంగా పెరిగిపోతున్న ఈ జనాభాని అరికట్టకపోతే ఏదో ఒక రోజు ప్రకృతి వైపరీత్యాల రూపంగా జనాభా అదుపు జరుగుతుందని మాల్థస్ మాటలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా వ్యాధి మరియు ప్రకృతి వైపరీత్యాలు సునామి వరదలు సంభవించి జనాభా తగ్గిపోవడం కాకుండా సహజ విధానాల ద్వారా కుటుంబ నియంత్రణ, చిన్న కుటుంబం చింతలేని కుటుంబం, మేమిద్దరం మాకు ఒక్కరు అన్న నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లడం ద్వారా జనాభా అరికట్టడమే మంచి విధానమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 2024 సంవత్సరం నాటికి జనాభాదినోత్సవ థీమ్ గా "లీవ్ నో వన్ బిహైండ్, కౌంట్ ఎవరీ వన్".భూమి మీద జనాభా భారం పెరుగుతున్న కొద్దీ మానవ మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందనీ జనాభా పెరుగుదల ప్రభావాలని గుర్తించి పరిష్కారం అన్వేషించే అవగాహన కోసమే జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామనీ ఈ సందర్భంగా రవికుమార్ తెలిపారు. అనంతరం పోలాకి పురవీధులు ప్రపంచ జనాభా దినోత్సవం సంబంధిత నినాదాలకు ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో మంగం శేఖర్ బాబు, బరాటం లక్ష్మి, ఏఎన్‌ఎంలు హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా కొత్ర రామారావు

విశాలాంధ్ర-మందస: కాపు హక్కుల పరిరక్షణ సమితి పలాస నియోజకవర్గ అధ్యక్షుడిగా హరిపురం గ్రామానికి చెందిన కొత్ర రామారావు నియమితులయ్యారు. ఈమేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి ఫణి కుమార్ నియామక ఉత్తర్వులు పంపించారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన కొత్ర రామారావు నియోజక వర్గంలో సుపరిచితులు. కాపు సంక్షేమ సంఘంలో క్రియాశీలక పాత్ర పోషించారు. సమకాలీన అంశాలపై స్పందించడంలో ముందుంటారు. రైతాంగ ఉద్యమంలో కూడా భాగస్వామ్యం అయ్యారు. జీడి పరిశ్రమ యజమానిగా కార్మిక సంఘాలతో కూడా మంచి అనుబంధం ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఇప్పటికే మందస మండలంలో తూర్పు కాపు సామాజిక వర్గ పరంగా తన వంతు సాయం చేస్తూ వచ్చారు. ఆయన సేవలను గుర్తించిన కాపు హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యవర్గం.. పలాస నియోజకవర్గ బాధ్యుడిగా నియమించింది. తనపై రాష్ట్ర నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని రామారావు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాపు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా నియమితులైన కొత్ర రామారావుకు కొత్ర ఆనందరావు, ప్రకాశరావు, హరి, వైకుంఠరావు, ముగ్గురుపెల్లి సోమనాథం, అగ్గున్న జగన్నాయకులు,కడగల జగ్గారావు, కడగల తేజేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

శివాలయానికి బైపల్లి కుటుంబం రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఈ మండలం లింగుడు పంచాయతీలో ఎంసున్నపల్లి గ్రామానికి చెందిన బైపల్లి మోహన్ రావు, బైపల్లి మోహన్ రావు, సోదరులు కుటుంబ సభ్యులు లింగుడు పంచాయతీలో గల పాతలింగూడు గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయమునకు లక్ష రూపాయలు విరాళాన్ని గురువారం ఆ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థమై, మరమ్మతులు, దూప, దీప, నైవేద్యాలు, కు జరిపేందుకు పునర్నిర్మాణం జరిపేందుకు తమ వంతు సహాయం కావాలని భక్తులు తన వద్దకు వచ్చారని బైపల్లి మోహన్ రావు తెలిపారు. దీంతో ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చి, లక్ష రూపాయలు చెక్కును ఆ గ్రామస్తులకు అందజేశారు. ఆయనతోపాటు ఎం సున్నాపల్లి గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

జనాభా పెరుగుదలపై అవగాహన అవసరం

లయన్ డా॥ఎం.కె మిశ్రో

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : లక్ష్మీనర్సుపేట గ్రామంలో ప్రాధమిక పాఠశాల మరియు కస్తూరిబా పాఠశాల ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్, ప్రధానోపాధ్యాయుడు, దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయుకుడు,సక్షం జిల్లా కన్వీనర్,సామాజిక వేత్త లయన్ డా॥ఎం.మిశ్రో మరియు కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ ఎం.వి.అంబికాలు మాట్లాడుతూ జనాభా పెరుగుదల అవసరాలు కల్పన అనేవి రెండు అనులోమ సంబంధం కలిగి ఉంటుందని సుస్థిర జనాభా పెరుగుదలపై అవగాహన అవసరం అని తెలిపారు.తదుపరి జనాభా ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర,కస్తూరిబా పాఠశాల టీచర్లు స్వర్ణలత, సాయి, బాల, సునీత, లీలావతి, ఈశ్వరి, అంగన్వాడి టీచర్ సంగీత మరియు విద్యార్ధి,విద్యార్థీనులు పాల్గొన్నారు.

పశుగ్రాస విత్తనాలు రైతులు వినియోగించండి ఏడీ లోకనాథం

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రైతు పశుగ్రాసాన్ని పెంపొందించాలని పశుసంవర్ధక శాఖ ఏడి మంద లోకనాథం అన్నారు. మండల కేంద్రంలో జలుమూరు పశుగణ పర్యవేక్షణ కేంద్రంలో గురువారం జరిగిన పశుగ్రాస వారోత్సవంలో పాల్గొని మాట్లాడారు. దిన దినం పశు సంపద దిగజారుతుందని దీనిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత రైతులపై ఉందని అన్నారు. పలువురు రైతులకు పశుగ్రాస విత్తనాలను అందజేశారు. ప్రభుత్వం అందించిన విత్తన బస్తా రూ. 460 లు ఇందులో రైతు వాటా115 అని లోకనాథం అన్నారు. ఆయనతోపాటు జలుమూరు, అచ్చుతాపురం వైద్యాధికారులు ముద్దాడ దీప్తి పట్ట సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పెన్షనర్లు

విశాలాంధ్ర-ఆమదాలవలస: స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ఎమ్మెల్యే కూన రవికుమార్ ని కలిసి రిటైర్డ్ పెన్షనర్ల సంఘం ప్రతినిధులు సమస్యలను వివరించారు. ముందుగా పూలమాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు సురవరపు సిమ్మినాయుడు, బొడ్డేపల్లి జనార్ధన రావు, గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహన్ రావు, కోశాధికారి హెచ్ వి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు డిలక్ష్మణరావు ఎన్ చంద్రశేఖర రావు కె షణ్ముఖరావు, బివి ర మణ, కార్యదర్శులు పి బానుజీ రావు కె సంజీవరావు, కార్యవర్గ సభ్యులు డిశ్రీరామమూర్తి, కె కోటేశ్వరరావు బిచిట్టయ్య, జెఎన్ రాజు, బలివాడ వెంకట రమణ, సూర్యనారాయణ అప్పలనాయు డు వాసుదేవరావు, ధనుంజయ రావు,కృష్ణ కుమార్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికులకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-పొందూరు: దేశానికి సేవలందించే విశ్రాంత సైనికులకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని ఆముదాలవలస ఎంఎల్ఏ కూన రవికుమార్ విశ్రాంత సైనికులకు హామీ ఇచ్చారు. రవికుమార్ను శ్రీకాకుళంలో మండలానికి చెందిన విశ్రాంత సైనికులు కలిసి సన్మానించారు. విశ్రాంత సైనికులకు ప్రభుత్వపరంగా అంచాల్సిన సౌకర్యాలు, ప్రయోజనాలు అందిస్తా మన్నారు. కార్యక్రమంలో హరిబాబు, లక్ష్మణరావు, రామారావు, తదితరులు ఉన్నారు.

రహదారి నిర్మాణానికి మోక్షం ఎప్పుడు?

విశాలాంధ్ర-నందిగాం: మండలం లోని నందిగాం నుండి కోటిపల్లి బడబంద, గొల్ల బంజేరిపేట మీదుగా రౌతుపురం రైల్వే స్టేషన్ వరకు చుట్టూ ఉన్న గ్రామస్తులు రైల్వే స్టేషన్ కి నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. చుట్టుపక్కల గ్రామాల వారు స్టేషన్‌కు వెళ్లేందుకు రహదారి మాత్రం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. దశబ్దాలు తరబడి రహదారికి నోచుకోక ఈ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారు. రైల్వే పనులు జరుగుతుండడంతో అక్కడ కాంట్రాక్టర్ మెటీరియల్ రోడ్డు మధ్యలో వేయడంతో గ్రామస్థులు రాకపోకలకు నానా అవస్థలుపడు తున్నారు. రహదారి అంతా ఛిద్రామవడంతో బంజరపేట గ్రామ ప్రజలు నందిగాం పట్నానికి, టెక్కలి పట్టణానికి చేరుకోవడానికి ఎన్నో ఇబ్బందులు గురి కావాల్సివస్తుంది. కాంట్రాక్టర్‌కు ఎన్నిసార్లు గ్రామస్థులు వేడుకుంటున్నప్పటికీ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఆరోగ్యవాహనం వెళ్లేందుకు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి రహదారి పనులు చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలివ్వాలని మంత్రిని గ్రామస్తులు వేడుకుంటున్నారు.